రసవత్తరంగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో గురువారం దేశబెద్దులతో నిర్వహించిన బండలాగుడు రసవత్తరాన్ని తలపించాయి. శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ బండలాగుడు పోటీలను వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలకు 10జతల ఎద్దులు పాల్గొన్నాయి.ఈ పోటీలలో వేంపల్లికి చెందిన పసుపులేటి రమణ ఎద్దులు మొదటి స్థానంలో నిలిచి రూ.30వేలు నగదు బహుమతిని గెలుచుకున్నారు. అలాగే అనంతపురం జిల్లా ఆత్మకూరు రవిచంద్ర, పులివెందుల బ్రాహ్మణపల్లె చిన్న పుల్లారెడ్డి లు ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు వీరికి రూ.25000, రూ.20000లు చొప్పున నగదు బహుమతిని అందజేశారు. అలాగే నాల్గవ ఐదవ ఆరవ బహుమతులకు వేముల మండలం పెర్నపాడు గ్రామానికి చెందిన రామాంజనేయులు, ఆత్మకూరు పోలన్న, అనంతపురం జిల్లా ముదిగుబ్బ కు చెందిన రమణ లు బహుమతులను అందుకున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, బలిజ సంఘం నాయకులు యార్వ వెంకటసుబ్బయ్య, బ్యాటరీ ప్రసాద్, కొంగనపల్లె మురళి, కొండలరావు, సోఫాల వీరా ఆంజనేయులు, తోటంశెట్టి హరి, వీరశైవ గురు జంగమ లింగాయత్ సంఘం నాయకులు వీరభద్రయ్య నాగభూషణం , అంగడి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన పుత్తా

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలోని శివాల పల్లి గ్రామ సర్పంచ్ ముమ్మడి సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి లను గురువారం కమలాపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి పరామర్శించారు. సుదర్శన్ రెడ్డి తండ్రి మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి మంగళవారం మృతి చెందారు. ఆరోజు పుత్తా నరసింహారెడ్డి అందుబాటులో లేని కారణంగా గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ మంచి రాజకీయ నేత అనుభవమున్న నాయకునిగా, ప్రజలకు సేవ చేసి మండలంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అటువంటి నాయకుడిని కోల్పోవడం మనందరికీ తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంది రెడ్డి శివారెడ్డి, మైనారిటీ నాయకులు షబ్బీర్, చెన్నూరు టౌన్ కన్వీనర్ ఆకుల చలపతి, యువ నాయకులు సిరంగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : శ్రీరామనవమి రోజున వికాస్ హరి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతా రామ కళ్యాణం మహోత్సవం సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు హాజరైన కొండ సుబ్బయ్య రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవున్ని కోరుకుంటూ ఇప్పుడు మన రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన అరాచ కాలకు అన్యాయాలకు దోపిడీలకు దౌర్జన్యాలకు తప్పుడు కేసులకు భూకబ్జాలకు మట్టి మాఫియా కు ఇసుక మాఫియా ఎర్ర చందనాలకు ఎస్సీల పైన దాడులు బీసీలపై దాడులు మైనార్టీ పై దాడులు ఉద్యోగస్తులను భయభ్రాంతులు చేస్తూ ఎక్కడ అభివృద్ధి లేకుండా అబద్దాల సంక్షేమం ప్రతిపక్షాలు రోడ్డుమీదికి రాకుండా కేసులు పెట్టడం ప్రజలకు చెప్పేదొకటి వాళ్ళు చేసేది మరొకటి కోర్టునే తప్పుదారి పట్టిస్తూ పరిపాలన సాగిస్తున్నారు ఈ పరిపాలన రాజశేఖర్ రెడ్డి పరిపాలన అని చెప్తున్నారు. దేవుడా మాకు ఆ రాజశేఖర్ రెడ్డి పరిపాలన అవసరం లేదు. మాకు శ్రీరామచంద్ర పరిపాలన కావాలి ఆ పరిపాలన కావాలంటే మా చంద్రన్న వస్తేనే రాష్ట్రంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో నీరు వ్యవసాయంతో అభివృద్ధి సంక్షేమంతో అన్ని జాతుల ప్రజలంతా సంతోషంగా ఉంటారని చంద్రబాబుని సీఎం చేసి ఈ రాష్ట్రాన్ని మీరే కాపాడాలని కొండ సుబ్బయ్య, నాదెళ్ల దస్తగిరి ఆ శ్రీరామచంద్రుని వేడుకున్నారు.

దివ్యాంగులకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో రంజాన్ మాసం పురస్కరించుకొని పట్టణం లోని మున్సిపల్ పాఠశాల ఆవరణంలో కుల,మతాలకు అతీతంగా దివ్యాంగులకు బట్టలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు పాల్గొని ఆయన చేతులమీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో దానధర్మాలు చేయడం ఆనందదాయ కం అని, ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాయం చేయాలని అన్నారు. దివ్యాంగులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని కోరారు. అందరికి ఆ అల్లా దీవెనలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్‌థెరిస్సా దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్‌హుస్సేన్, అల్తాఫ్, మహమ్మద్ బాష, వెంకటసుబ్బయ్య, పవన్, భద్రుడు, హనుమంతు, ఖాజాతో పాటు దివ్యాంగులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగను, దేవరను ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్ఐ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని గ్రామాల వారీగా ప్రతి గ్రామంలో రంజాన్ పండుగను ఘర్షనలు పడకుండా కుల,మతాలకు అతీతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ విద్యాసాగర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ వంశీధత్ గౌడ్, మైదుకూరు రూరల్ సీఐ నరేందర్‌రెడ్డి వారి పర్యవేక్షణలో ప్రతి గ్రామంలో పోలీస్ నిఘా ఉంటుందని అన్నారు. ఇది దృష్టిలో పెట్టుకొని రంజాన్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలకు స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద పీస్ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంను ఉద్దేశించి ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో రంజాన్‌ను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. అదేవిధంగా ఏప్రిల్ నెలలో సోమిరెడ్డిపల్లె గ్రామంలో దేవర ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైభవోపేతంగా శ్రీరామనవమి వేడుకలు

ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేసిన ఎమ్మెల్యే దంపతులు

ఘనంగా స్వాగతం పలికిన టీటీడీ అధికారులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట ఏకశిలా నగరం కలియుగ వైకుంఠంలో దీప అలంకరణలతోనూ పుష్పాల అలంకరణ తోను అంగరంగ వైభవంగా అలంకారంతో దేదీప్యమానంగా వెలుగు నింపింది. శ్రీరామ నవమి వేడుకలలో సందర్భంగా ఉదయం నుండి స్వామివారికి పూజలను శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. రాజంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్‌రెడ్డి దంపతులు ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు. అలాగే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు దంపతులు ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. వారికి టీటీడీ అధికారులు ఆలయ లాంఛనాలతో అర్చకులు టీటీడీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చుట్టూ మేళతాళాల మధ్య ప్రదక్షిణాలు చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు అనంతరం స్వామివారికి సమర్పించిన ముత్యాల తలంబ్రాలను సీతారాముల కళ్యాణ వేదిక వద్ద తయారు చేస్తున్న ముత్యాల ప్యాకెట్లలో కలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ రంగం మండపంలో ఆలయ ఉత్సవ మూర్తులను శోభయమానంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అలాగే భారీగా భక్తులు తరలి రావడంతో టీటీడీ అధికారు లు క్యూలైన్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి స్వామివారి దర్శనం అయ్యేలా ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసిన వైయస్సార్సీపీ నాయకులు అన్న దాన కార్యక్రమాలు భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన భక్తులకు నీటి సదుపాయము, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు డిఎస్పి వెంకట శివారెడ్డి స్థానిక సీఐ ఎస్సై మధుసూదన్ రావు పోలీస్ సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశారు.

రామభక్తులకు అన్నప్రసాదం చేయడం పూర్వజన్మసుకృతం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రామ భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం పూర్వజన్మ సుకృత మని రాజం పేట నియోజకవర్గ యువ నాయకులు మేడా విజయశేఖర్, మేడా రాజశేఖర్ రెడ్డి అన్నారు. దక్షిణ భారతదేశంలోని అత్యంత అద్భుతమైన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవా లకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారు కాబట్టి అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం మాకు దేవుడు ఇచ్చిన వరమని మేడ విజయ శేఖర్ రెడ్డి, మేడ రాజశేఖర్ రెడ్డిలు అన్నారు. గురువారం శ్రీరామనవమి సందర్భంగా రామాలయం వెనుక భాగాన ఉన్న విశాల ప్రాంతంలో జర్మనీ షెడ్డులో ఏర్పాటు చేసిన అన్నప్రసాదం కార్యక్రమానికి ఉదయం 8 గంటల నుంచి భక్తులు బారులు తీరి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ అన్నప్రసాదం బ్రహ్మోత్సవాలు అయిపోయేంత వరకు నిరం తరాయంగా కొనసాగిస్తామని మేడా విజయశేఖర్‌రెడ్డి, మేడా రాజశేఖర్‌రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, లేబాక సంజీవరాయుడు, మల్లి నారాయణరెడ్డి, మన్నేరు సుబ్బరాయుడు, మోదగల హరి, కుమ్మినేని మల్లి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోతన జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్స వాలలో పోతన సాహిత్య పీఠం ఆధ్వర్యంలో గురువారం అన్ని ధార్మిక ప్రాజెక్టుల అధికారి రాజగోపాల్ రావు అధ్యక్షతన నిర్వహించారు సందర్భం గా రుక్మిణి గాండీవం గురించి భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి శ్రీరామ జననం గురించి గురించి క్షుణ్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతన సాహిత్య పీఠం కార్యదర్శి గుమ్మడి నారాయణరెడ్డి రుక్మిణి గాండీవం గురించి భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి శ్రీరామ జననం గురించి డాక్టర్ సరోజ సీతారామ కళ్యాణం గురించి వల్లూరు చిన్నయ్య కుచేలో వాక్యానం గురించి లోకనాదం శరణాగత తత్వరా గురించి పసుపులేటి శంకర్ భక్తి రసం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ అధికారి విజయలక్ష్మి ఢిల్లీ రెడ్డి గోపి బాబు ఉత్తరపల్లి రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాలవారీగా శ్రీరామనవమి పండుగ పర్వదినం సంధర్భంగా ఆలయాలు ప్రత్యేకంగా ముస్తాబు చేసి సీతారాముల స్వామికి ప్రత్యేకంగా పూజలు, పానకం, వడపప్పు భక్తులకు పంచిపెట్టారు. అదేవిధంగా గ్రామాలలో ప్రత్యేక పూజలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లను అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం పరిధిలో ఉన్న రాములస్వామి గుడిలో ఉదయం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేపట్టారు. వడ్డే సంఘం నాయకుడు రామస్వామి ప్రత్యేకంగా పూజలు చేసి భక్తులకు పానకం, వడపప్పు అందచేశారు.

పిల్లలకు మంచి చదువు ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పిల్లలకు ఆస్తులు, ఎకరాలు ఇచ్చే కంటే మంచి చదువు ఇచ్చేందుకు తల్లిదండ్రుల కృషిచేసి తమ పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని కడప డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని పవన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 30వ 10వ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపవిద్యా శాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో తమ పిల్లలకు ఆస్తులు, ఎకరాలు ఇవ్వడంలో పోటీ పడకుండా నైతిక విలువలతో కూడిన మంచి విద్యను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. విద్య విలువ తెలిసిన విద్యావేత్త లెక్కల జోగిరామిరెడ్డి నిబద్ధత అకుంఠిత దీక్షతో 30 సంవత్సరాలుగా విద్యా సంస్థను నడుపుతూ నైతిక విలువలతో కూడిన ఉత్తమ విద్యతో పాటు, క్రీడలు, పోటీ పరీక్షల్లో విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతున్నారని కొనియా దారు. సభకు అధ్యక్షత వహించిన పవన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి మాట్లాడుతూ 1993లో కేవలం 50 మంది విద్యార్థులతో పాఠశాలను స్థాపించి అక్కాయపల్లె ప్రజలు, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఉన్నత ప్రమాణాలతో విద్యాసంస్థలు నిర్వహిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. 2008-2009 టెన్త్ ఫలితాలలో 584 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఏడవ ర్యాంకు 580 మార్కులతో పదవ ర్యాంకు, 578 మార్కులతో 12వ ర్యాంకులు సాధించామన్నారు. గ్రేడింగ్ వచ్చిన తర్వాత కూడా 2016-17 వ సంవత్సరంలో 17 మంది విద్యార్థులు పదికి పది పాయింట్లు తో జిపిఏ సాదించామన్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుగుతున్న ఫేర్వెల్ డే వేడుకలను చూస్తుంటే తనకు గత స్మృతులు గుర్తుకొస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణ ,నైతిక విలువలతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, తాము చదివిన పాఠశాలకు ,సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రముఖ మోటివేటర్ డాక్టర్ నరసింహారెడ్డి విద్యార్థులకు పలు అంశాలపై సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. అనంతరం 2021, 2022కు సంబంధించి 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథులు నగదు పురస్కారాలను అందజేశారు. డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ టి నరసింహారెడ్డిలను పవన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తరఫున లెక్కల జోగిరామిరెడ్డి ఘనంగా సత్కరించారు. అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన వేడుకలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.పెద్ద సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు ఏపీయూడబ్ల్యుజే నాయకులు దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి సంస్మరణ సభ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాయలసీమ చరిత్రలో చెరగని శిలాక్షరంగా నిలచిన ఏపీయూడబ్ల్యుజే నాయకులు, ఏపీ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ ఈ నెల 22వ తేదీన పరమపదించిన విషయం అందరికీ తెలిసిందే. కాగా ఆయన సంస్మరణ సభ ఈ నెల 31వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ హాలులో జరుగుతుందని ఏపీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు పి.రామసుబ్బారెడ్డి, సెక్రటరీ నాగిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. 1957 ఆగష్టులో కడప జిల్లా పులివెందుల తాలూకా సింహాద్రిపురం మండలం కొరగుంటపల్లెలో ఆయన జన్మించారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఎంఏ ఫిలాసఫీ చదివారు. 1978లో ఆంధ్రప్రభ బెంగుళూరు ఎడిషన్‌లో సబ్ ఎడిటర్‌గా జాయిన్ అయ్యారు. 1980లో ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ స్టాఫ్ రిపోర్టర్‌గా కడపలో ఆయన ఉద్యోగ జీవితం ప్రారంభించారు. అప్పటి నుండి విలేఖరి గా ఆయన జిల్లాలోని పాత్రికేయులందరికీ అండగా, వృత్తి పరంగా అందరికీ ఆదర్శంగా ఉంటూ 2006 వరకు కడపలో పని చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షుడుగా సుమారు 20 సంవత్సరాలు, రాష్ట్ర శాఖ కార్యదర్శిగా మూడు సంవత్సరాలు పనిచేసి జర్నలిస్ట్ లకు జిల్లాలో రక్షణ కవచముగా నిలిచారన్నారు. 1983లో ప్రారంభమై 1989 వరకు కొనసాగిన రాయలసీమ ఉద్యమంలో అత్యంత నిబద్ధతతో పని చేశారన్నారు. రాయలసీమ కరువు చరిత్రను, ప్రజల కడగండ్లను, సీమ నీటి అవసరాలు గురించి ప్రపంచానికి చాటి చెప్పారు. ఉద్యమంలో ఆయన పాత్ర చరిత్ర మరవలేనిదన్నారు. ఆయన ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా మూడు సంవత్సరాలు పని చేసిన కాలములో విలేకర్ల వృత్తి నైపుణ్యాలను పెంచడానికి కృషి చేశారని ఆయన అనారోగ్యంతో మార్చి 22 న స్వర్గస్తులు అయ్యారని వారు తెలిపారు. ఆయనకు నివాళులు అర్పించడం కోసం కడప జిల్లా పరిషత్ సమావేశ మందిరములో ఈ నెల 31 శుక్రవారం ఉదయం 10 గంటలకు సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని కావున విలేకర్లు, మిత్రులు, సహచరులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని వారు ఆ ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ హోం మంత్రి డా. ఏం వి మైసూరా రెడ్డి, రాయలసీమ ఉద్యమ నాయకులు సీహెచ్ చంద్రశేఖర్ రెడ్డి, భూమన్, గౌరవ అతిథులుగా ప్రభుత్వ అంతరాష్ట్ర సంభందాల సలహాదారు దేవులపల్లి అమర్, సీనియర్ ఎడిటర్ కె. రామచంద్ర మూర్తి, ఎంఎల్ఏలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, కడప జడ్పీ చైర్మన్ అమరనాథ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ లు విశ్వేశ్వర్ రెడ్డి, రమేశ్ రెడ్డి, కౌన్సిల్ మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డి, తులసి రెడ్డి, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాల్గొంటారు.

నేత్రపర్వంగా రాములోరి కల్యాణం

ఆలయాల్లో అన్నదానం- పరవశించిన భక్తులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం యర్ర గుంట్ల ప్రాంతంలోని రామాలయాలు శ్రీరామనామ స్మరణతో మారుమ్రోగాయి. ప్రత్యేకించి శ్రీ సీతారాముల కల్యాణ ఘట్టం భక్తుల మదిని దోచింది. రాముల వారు సీతమ్మ వారి మెడలో మాంగల్యధారణ గావించిన సన్నివేశం నేత్రపర్వంగా సాగింది. కడప రోడ్డులోని క్రాంతినగర్‌లో గల శ్రీ సీతారాముల ఆలయంలో జరిగిన కల్యాణ మహోత్సవంలో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, 5వ వార్డు కౌన్సిలర్ తుంగా వెంకటరామిరెడ్డి సతీమణి అమృతతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈ ఉత్సవంలో 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి దంపతులు, ధర్మకర్త కొత్తపు రామమోహన్‌రెడ్డి, మున్సిపల్ కాంట్రాక్టర్ ఎస్.శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే 7వ కౌన్సిల్ వార్డు పరిధిలోని ఆలయం వద్ద జరిగిన కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ సానేపల్లె వెంకటప్రసాద్‌రెడ్డి, పారిశ్రామికవేత్తలు తుపాకుల పవన్‌కుమార్‌రెడ్డి, జక్కు చెన్నకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే నిడిఊరు రామాలయంలో జరిగిన ఉత్సవంలో స్థానికు లతో పాటు పుర ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అన్ని చోట్ల పానకం, వడపప్పు పంపిణీ చేశారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని శిల్పారామంలో గురువారం శ్రీరామ నవమి పర్వదినం పురస్క రించుకుని పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నవమి వేడుకలను వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు సందర్శకులకు వడపప్పు, పానకం పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలల్లో భాగంగా ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు మీ ఇంటికి ముందో గేటు అది దూకాలంటే దౌటు అంటూ సాగే ఈ పాటతో మొదలై ఏ నైరే నైరే నాయి నైరే బాబా, ఆల్మోస్ట్ పడిపోయిందే పిల్లా పిల్లా, దిగు దిగు దిగు నాగ నాగన్న దివ్యా సుందర నాగో నాగన్న, సుగుణ సుందరి సుగుణ సుందరి, బుట్టబొమ్మా బుట్టబొమ్మా తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కొత్తగా వచ్చిన టూ సీటర్ పెడల్ స్వాన్ బోట్ మరియు సింగిల్ సీటర్ వాటర్ సైకిల్ కు పూజలు నిర్వహించిప అపంతనం వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్,నృత్య శిక్షకుడు సింహ, రవీంద్రనాథ్ శర్మ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లయ్ డైరెక్టర్, హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీ పార్నపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో అంగ రంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. గురువారం మైదుకూరులోని వీధిలో వెలసిన శ్రీ రామాలయం గుడిలో అంగరంగ వైభవంగా సీతారాములకు కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అలాగే చుట్టుపక్క లా ఉన్న గ్రామాల నుంచి కూడా ప్రజలు వచ్చి పార్వతి నగర్ లోని సీతారాముల కళ్యాణం హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయాల యను రకరకాల విద్యుత్ దీపాలతో పూలమాలతో అలంకరించారు . వచ్చిన ప్రజలకు ఎండ తగలకుండా చలవ పందిళ్లు ఏర్పాటు చేశారు. శ్రీ సీతారామాలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయాల యందు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చాలా గ్రామాలలో రాత్రికి సీతారాముల, లక్ష్మణ,ఆంజనేయ స్వాములను గ్రామాలలో ఊరేగింపు నిర్వహించారు. రాత్రికి హరి భజన కార్యక్రమాలు నిర్వహించారు.

వైభవంగా సీతా రాముల కళ్యాణం

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ ఏపీఎస్పీ బెటాలి యన్ ఎదురుగా వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో గురువారం శ్రీరామ నవమి పండుగ సందర్భంగా సీతారాముల ఉత్సవమూర్తులకు కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంటు శ్రీనివాసరావు, ఆయన సతీమణి బాగ్యలతల ఆద్వర్యంలో నిర్వహించిన స్వామి వారికి కళ్యాణ మహోత్సవంలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహ వాచనం, జీలకర్ర బెల్లం, కంకణాధారణ, మాంగల్యధారణ, ముత్యాల తలంబ్రాలు, బ్రహ్మముళ్ళు వంటి పూజా కార్యక్రమాలతో వేద పండితులు మధుసూదన్ శర్మ, బాబుశర్మ, విక్రమ్ శర్మల వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల మధ్య స్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో బాగంగా కమాండెంటు దయతులు శ్రీ సీతారామ లక్ష్మణుల మూల విరాట్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం వచ్చిన భక్తులకు కమాండెంటు శ్రీనివాసరావు, అసిస్టెంటు కమాండెంట్లు కె.వెంకట్ రెడ్డి, పి.ఎన్.డి ప్రసాద్, స్థానిక నాయకులు శ్రీనివాసులు నాయుడు, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఏఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామ కళ్యాణ్ ఉత్సవం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : శ్రీరామనవమి పురస్కరించు కొని మండల వ్యాప్తంగా సీతా రామ దేవాల యాల్లో శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. పెసరపప్పు బెల్లం పానకం ప్రసాదాలతో భక్తులకు పంచిపెట్టారు. ఉదయం నుంచి సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాములకు క్షీరాభిషేకం చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం సీత రాములకు ఘనంగా కళ్యాణోత్సవం నిర్వహించారు అనంతరం భక్తులకు పెసరపప్పు బెల్లం పానకం ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుర్నూతల గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవానికి రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పాల్గొని ఘనంగా పూజల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మాజీ మార్కెట్ చైర్మన్ గాజుల ఖాదర్బాషా రామాంజనేయులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం పెద్దినేకాల్వ పంచాయి తీలోని బెస్తపల్లె కు చెందిన పోతి శ్రీనివాసులు నాయుడు(56) అనే వ్యక్తి ఈనెల 29వ తేదీన అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాసులు నాయుడు ఆచూకీ లభిస్తే తమకు సమాచారం ఇవ్వాలని అతని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ఎగువఈడిగపల్లిలో సీతారాముల కళ్యాణం



విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె శ్రీరామనవమి సందర్భంగా ఎగువ ఈడిగ పల్లెలో ఘనంగా సీతారాముల కళ్యాణాన్ని వైసీపీ నాయకులు యర్రపురెడ్డి శరత్ గిరిరెడ్డి సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలతో పాటు, బొట్టు మెట్టే అన్న ప్రసాదాలు తానే స్వయంగా సమకూర్చడం గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులు హాజరైయారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



కళ్యాణమహోత్సవానికి తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శ్రీరామనవమి సంధర్భంగా పట్టణంలోని 10వ వార్డులో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి దంపతుల ఆధ్వర్యంలో సుబ్బిరెడ్డి కొట్టాలలోని శ్రీ రాములవారి దేవాలయంలో సీతారాముల కళ్యాణమహోత్సవానికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాల్గొని తలంబ్రాలు సమర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, తొగటవీర సంఘం అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, 11వ వార్డు ఇంచార్జ్ కసిరెడ్డి మహేశ్వరరెడ్డి, జిల్లా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ కొండ ధనలక్ష్మి, వైకాపా మహిళా నాయకురాలు గుమ్మళ్ల పద్మ, పార్వతి, దేవాలయ కమిటీ మెంబర్లు, లాయర్ చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో గల వివేకానంద సేవాశ్రమం నందు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవాశ్రమం నిర్వాహకురాలు ముత్తుముల రామతులసి మాట్లాడుతూ రహదారి పక్కన వెళ్ళే బాటసారులకు, రోజువారీ కూలీలకు, పశువుల కాపరులకు దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించమన్నారు. నిత్యం ఆశ్రమానికి త్రాగునీరు కోసం కూలీలు, బాటసారులు వస్తుండటంతో మట్టి కుండలతో చలువ పందిరి వేసి చలివేంద్రం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, దాదన నాగవేణి, విజయ లక్ష్మి, ప్రసాద్, పీరారెడ్డి పాల్గొన్నారు.

వార్డు పర్యటన

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలోని పలు వార్డులను గురువారం మునిసిపల్ ఇంచార్జి వై ఎస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డిలు పర్యటించారు. ఈ సందర్బంగా వారు 6వ క్రిష్టియన్ లైన్ నందు సందర్శించారు. ఇళ్ల ముందర చెత్త వేయకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అక్కడి ప్రజలకు సూచించారు. నీటి సరఫరా మరియు వీధి లైట్ల పనితీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం గుంతబజారు శివాలయం వద్ద వున్న భూగర్భ డ్రైనేజీ మురుగు నీటి సరఫరా సమస్యను గల్ఫర్ ద్వారా శానిటేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో పరిష్కరించారు. కార్యక్రమం నందు కౌన్సిలర్ కాంతమ్మ మునిసిపల్ ఇంజనీరు సుభాష్ చంద్రబోస్ శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శమీవృక్ష యాగం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక శ్రీఏరువాక గంగమ్మ తల్లి జాతర (ఆవులపబ్బం) మహోత్సవంలో భాగంగా గురువారం సిద్ధభక్తి యాగంతో పాటు శమీవృక్ష యాగం వైభవంగా జరిగింది. స్థానిక కడప రోడ్డులోని మార్కెట్ యార్డులో జరిగిన శమీవృక్ష యాగంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా అమ్మవారి ఆలయం వద్ద నుండి మేళతాళాలతో మార్కెట్ యార్డు చేరుకున్నారు. అనంతరం అక్కడ జమ్మి వృక్షానికి ప్రత్యేక పూజలతో పాటు యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులతో పాటు పురప్రముఖులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో గురువారం రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా సీతా రామలక్ష్మణ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. అనంతరం మధ్యాహ్నం గ్రామ పెద్దల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

శ్రీరామనవమి సంధర్భంగా బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని తోట్లపల్లె పంచాయతీని వెలసిఉన్న శ్రీశ్రీ అచలానంద ఆశ్రమం నుండి శ్రీరామనవమిని ఉద్దేశించి భక్తులు ఆశ్రమ మఠాధిపతులు శ్రీశ్రీ విరజానంద స్వామి ఈ బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. తోట్లపల్లె నుండి బ్రహ్మంగారి మఠం వరకు బైక్ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. బ్రహ్మంగారి పురవీధుల్లో జైశ్రీరామ్ అంటూ నగర సంకీర్తన చేపట్టారు. అనంతరం ఈశ్వరిదేవి మఠాధిపతులు శ్రీ వీరశివకుమార్ స్వామితో కలిసి బ్రహ్మంగారిని దర్శించుకున్నారు. వారికి ప్రత్యేకంగా వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ సిబ్బంది ప్రత్యేకపూజలు చేపట్టారు. అనంతరం జగన్మాత ఈశ్వరిదేవిని కూడ దర్శించుకున్నారు. వారు మాట్లాడుతూ బ్రహ్మంగారి విగ్రహాలను ఈనెల 14వ తేది నుండి మఠం పరిధిలో ఉన్న గ్రామాల వారీగా ఈ శోభయాత్రను చేపట్టడం జరిగిందని అన్నారు.

భూముల అన్యాక్రాంతానికి రంగం సిద్ధం

పేదల భూములు లాక్కోవడానికి ప్రణాళికలు రచించిన అధికారులు
జిల్లాలో నిషేద జాబితా నుండి భూములు తొలగిస్తే ఉద్యమం : సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లాలో 31,399 ఎకరాల భూమి అన్యాక్రాంతం కానుండడంతో పాటు అసైన్మెంట్ సమావేశాలు జరగకుండా పేదలకు దక్కాల్సిన భూములను ప్రభుత్వ పెద్దలకు ముట్ట చెప్పడానికి జిల్లా రెవెన్యూ యంత్రాంగం రంగం సిద్ధం చేసిందని జిల్లాలో నిషేధిత జాబితా నుంచి భూములు తొలగిస్తే ఉద్యమం తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. గురువారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాలి చంద్ర మాట్లాడుతూ కోర్టును ధిక్కరించేలా పనులు చేయవద్దని ఎవరెన్ని సార్లు హితబోధచేసినా, నిబంధనల ప్రకారమే నడుచుకోండి అని కోర్టులు ఆదేశించినా జగన్ సర్కార్ మాత్రం డోంట్‌కేర్ అంటోదని 'మేం అనుకున్నదే చేస్తాం' అని ఆచరణలో నిరూపిస్తోంది. నిషేధ భూముల విముక్తికి రిటైర్డ్ జడ్జి ఉన్న కమిటీయే నిర్ణయాలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినా, ప్రభుత్వ న్యాయవాది గుర్తుచేసినా అవేం పట్టనట్లుగా వ్యవహరిస్తోంది. మొన్నటికిమొన్న ఎనిమిది జిల్లాల్లో 1,34,257 ఎకరాలను రాష్ట్రస్థాయి కమిటీతో సంబంధం లేకుండానే నిషేధిత జాబితా నుంచి తొలగించింది. ఇప్పుడు కడప జిల్లాలో 31,399 ఎకరాలను 'విముక్తి' చేసింది. ఆ భూములు ఎవరివో, వాటి సర్వే నంబర్లు ఏమిటో, ఏ గ్రామానికి చెందినవో తెలియకుండా పాత జీవోలోని (200) సీరియల్ నంబర్లను వేసి వాటికి నిషేధ విముక్తి కల్పిస్తున్న సర్కారు ఈనెల 27న ఉత్తర్వు (జీవో నం.152) జారీ చేసింది. కడపతో కలిపి 9 జిల్లాల పరిధిలో సర్కారు ఇప్పటిదాకా ఇలా 1,65,656 ఎకరాలను 22(ఏ) నుంచి బయట పడేసింది. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని 22(ఏ) (1) (ఇ) జాబి తాలో ఉంచిన భూములను బయటకు తీసింది, రెవెన్యూశా ఖపై ఒత్తిడి తీసుకొచ్చి, రిటైర్డ్ జడ్జీతో కూడిన కమిటీ లేకుండా అధికారుల స్థాయిలోనే ఇ-కేటగిరీ భూములకు విముక్తి కల్పించింది. 20,731 ఎకరాలను ఇ నుంచి ఏ, బి, సి. డీ కేటగిరీలకు మార్చింది. అంటే, ఈ భూములపై ఇక జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకోవచ్చు. నిషేధిత జాబితాలో ఉన్న 31,399 ఎకరాలను పూర్తిగా 22 (ఏ) నుంచి తొలగిం చారు. ఇందులో ప్రభుత్వ ఆసక్తి ఉన్న భూములు ఉన్నాయి.. రైతులు, ప్రైవేటు వ్యక్తులు, పట్టా భూముల సంఖ్య తేలాల్సి ఉంది. ఒకేసారి గంపగుత్తగా 22(ఏ) నుంచి భూములను తీసేశారు. ఈ మేరకు రెవెన్యూశాఖతో ఉత్తర్వులు ఇప్పించారు. వీటి ఆధారంగా భూములను రిజిస్ట్రేషన్ శాఖ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తుంది. తక్షణం ప్రభుత్వాలు తన ఆలోచన విరమింప చేసుకోవాలని లేనిపక్షంలో ఉద్యమం తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. చంద్రశేఖర్, కేసీ బాదుల్లా, జిల్లా సమితి సభ్యులు మునయ్య, బాలరాజు, నాయకులు మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు మండల పరిధిలోని పైడి కాల్వ గ్రామం సమీపంలో కొలువైన శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. వల్లూరు ఉన్నత పాఠశాల నందు వెలిసిన సీతారాముల ఆలయంలో కూడా వైభవంగా సీతా రాముల కళ్యాణం నిర్వహించారు. స్వామి వారికి ఉదయం నుంచి పాలాభిషేకము నిర్వహించారు. సీతారాముల స్వాములవారి కళ్యాణం మంగళ హారతి నిర్వహించామని ఆలయ ప్రధాన అర్చకులు హరి నారాయణ స్వామి తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్రంపాటి విశ్వనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి, కె.సురేష్ రెడ్డి, ఐ.సుబ్బారెడ్డి, బాల్ లింగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర చెన్నూరు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ నామ సంకీర్తన క్షేత్రంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన ఈ కళ్యాణాన్ని తిలకించిన భక్తులు పులకించిపోయారు. ఒంటిమిట్ట కోదండ రామస్వామి కళ్యాణాన్ని తలపించే విధంగా సాగిన ఈ కళ్యాణం ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలకు ముగిసింది. కళ్యాణాన్ని తిలకించేందుకు చెన్నూరు గ్రామం తో పాటు మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అంతకుముందు తెల్లవారుజాము నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం గావించారు. అనంతరం 12 గంటల నుండి అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణానికి స్థానిక ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కనపర్తిలో: మండలంలోని కనపర్తి గ్రామంలో గురువారం శ్రీరామనవమి శ్రీ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వృషభరాషులచె బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. విజేతలైన ఎడ్లకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పెనుమూరు రఘు రామి రెడ్డి ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. సాయంత్రం సీతారామ లక్ష్మణుల గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

శ్రీరామనవమి సంధర్భంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కొండాపురం: శ్రీరామనవమి సంధర్భంగా కొండాపురంలోని రామాలయం సీతారాముల కళ్యాణం నందు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారీ ఆయనను పూలమాలలతో సత్కరించారు. ఈ సంధర్భంగా ఆయన ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయం వద్ద మచ్చుమర్రి గామానికి చెందిన ఈశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టిబాబు, కొట్టాలపల్లె అరుణ్‌కుమార్‌రెడ్డి, అంకిరెడ్డి, మచ్చుమర్రి రామసుబ్బారెడ్డి, చరణ్, శివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పానకం, వడపప్పు పంపిణీ చేసిన అమీర్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని హబీబుల్లా స్ట్రీట్‌లో బాలకృష్ణ అండ్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భముగా భక్తులకు ప్రజలకు పానకము, వడపప్పు, దోసకాయలను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విఎస్ అమీర్ బాబు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మం, ధైర్యం, లోకహితం కోరే మహోన్నత ప్రజా పాలకుడు శ్రీరామచంద్రమూర్తి. లోకకల్యాణం కోసమే సీతా రాముల కళ్యాణం. సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నానని అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్లాబకాష్, గాజులపల్లె రాఘవేంద్ర, జలతోటి జయకుమార్, బుర్రి రెడ్డయ్య యాదవ్, సిఎస్ నాసర్‌అలీ, రమేష్‌బాబు రాయల్, కరిముల్లా పాల్గొన్నారు.

ఘనంగా విశ్వనాధపురంలో శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ కోదండరామ దేవస్థానం లో సీతారాముల కళ్యాణ, గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారని సర్పంచి కోగటం సుజాతమ్మ వారి కుమారులు కోగటం జగదీశ్వర్ రెడ్డిచ కోగటం ఈశ్వర్ రెడ్డిలు అన్నారు, గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొప్పర్తి గ్రామం విశ్వనాధపురంలో శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం నందు శ్రీరామనవమి కన్నుల పండుగగా సీతారామ కళ్యాణోత్సవం నిర్వహించామన్నారు. అనంతరం కందుల శివానందరెడ్డి సతీమణి రాజేశ్వరమ్మ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పండుగ సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలకు ముఖ్య అతిథులుగా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, సీకే దీన్నే జడ్పిటిసి సభ్యులు నరేన్ రామానుజన్ రెడ్డి, రాజోలు వీరారెడ్డిలు హాజరై పోటీలను ప్రారంభించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. సాయంకాలం స్వామివారి గ్రామత్సవం సందర్భంగా కోలాట కార్యక్రమాలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

ఘనంగా పార్వేట ఉత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో గురువారం పార్వేట ఉత్సవాన్ని గ్రామస్థులు ఘనంగా నిర్వహించా రు. శ్రీరామ నవమి పండుగకు ముందు రోజు కొంత మంది యువకులు అడవికి వెళ్లి కుందేళ్లను పట్టుకొస్తారు. సాయంత్రంవేళ గ్రామ శివార్లలోని ఓ పొలంలోకి తీసుకెళ్లి వాటిని వదలుతారు. అవి పరుగెడుతుంటే వాటిని వెంటాడి పట్టుకోవడం ఈ పార్వేట ఉత్సవంలో సరదా తెప్పిస్తుంది. కుందేళ్లను పట్టుకోవడానికి యువకులు ఎంత ప్రయత్నం చేసినా అవి దొరకలేదు. వేట అనంతరం జీవించే హక్కు ప్రతి జీవికి ఉందన్న వన్యమృగ చట్టం ప్రకారం వాటి బతుకుదెరువు కోసం తిరిగి వాటిని అడవిలోకి వదలారు. ఈ పార్వేట ఉత్సవానికి ముఖ్య అతిధిలుగా గోవిందరాజ టెక్స్టైల్స్ జిఎం శివకుమార్, సుబ్రహ్మణ్యంలు హాజరయ్యారు. కార్యక్రమంలో యువకులు, యువతులు పాల్గొన్నారు.

లక్ష్యసాధన దిశగా పన్నుల వసూళ్లు

ఇంటి పన్ను 82.07శాతం- నీటి పన్ను 49.07శాతం- తగ్గేదేలే..అంటున్న యంత్రాంగం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక యంత్రాంగం పన్నుల వసూళ్లలో లక్ష్యసాధన దిశగా పయనిస్తోంది. పన్నుల చెల్లింపుపై వివిధ రూపాలలో ప్రచారం నిర్వహించి స్థానికులలో అవగాహన కల్పించిన నేపథ్యంలో వసూళ్లు ఆశాజనకంగానే ఉన్నాయని చెప్పవచ్చు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబందించి ఇంటి పన్ను రూ.2.24కోట్లు లక్ష్యం కాగా రూ.1.85కోట్లు వసూలై 82.07శాతంలో నిలవడం గమనార్హం. ఇంటి, నీటి పన్నులతో పాటు ఖాళీ స్థలాలపై విధించిన పన్నులు సైతం వసూలు కావడం విశేషం. కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డిలు యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ సూచనలు, సలహాలు చేసిన ఫలితంగానే ఆ మేరకు వసూళ్లు అయ్యాయన్న అభిప్రాయం నెలకొంది. పన్నుల వసూళ్ల ప్రక్రియలో తగ్గేదేలే అన్న తరహాలో సిబ్బంది సమిష్టిగా కృషి చేయడంతో మెరుగైన ఫలితం దక్కిందని వారు అంటున్నారు. కాగా నీటి పన్నులకు సంబందించి రూ.68.05లక్షలు వసూలు కావాల్సి ఉండగా రూ.34.04 లక్షల మేర వసూలైంది. దీంతో 49.07 శాతం మాత్రమే వసూలు కావడం గమనార్హం. శుక్రవారం నాటితో గడువు ముగియనున్న నేపథ్యంలో మరింత పన్ను వసూలు సాధ్యం కావచ్చన్న అభిప్రాయం పురపాలక యంత్రాంగంలో ఉంది.

వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రామాలయాలల్లో సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతటా పానకం, వడపప్పు పంపిణీ చేశారు. అనంతరం సీతారామ కల్యాణం జరిపించారు. ఆ తర్వాత మధ్యాహ్నం అన్నదాన సంతర్పరణం చేశారు. సాయంత్రం రాములోరి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉగాది పండుగ తర్వాత వచ్చే శ్రీరామ నవమి వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఏడాది పొడవునా కష్టాలు, ఆపదల నుంచి గట్టెక్కించాలని, కరోనా వంటి మహమ్మారిని దరిదాపుల్లోకి రాకుండా చూడాలని, ఆయురారోగ్యా లతో పాటు బోగభాగ్యాలను ప్రసాదించాలని భక్తులు వేడుకున్నారు.

'మానవత' ఆధ్వర్యంలో: పట్టణ పరిధిలోని మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని యాపిల్ మెడికల్ స్టోరు వారి సౌజన్యంతో చలివేంద్రం (చల్లనినీరు) ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని విశ్రాంత తహశీల్దార్ సివి ప్రభాకర్‌రెడ్డి, విశ్రాంత జేఈ నంబూరి సుబ్బరాయుడులు ప్రారంభించారు. వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మానవత సేవా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి వెల్లడించారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రం కొనసాగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు గోపాల్‌రెడ్డి, కృష్ణమూర్తి, శివరామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, మైసూరారెడ్డి, హరిశ్చంద్రారెడ్డి, మెడికల్ స్టోరు యజమాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మెగా టూవీలర్స్ స్పేర్‌పార్ట్స్ ఆధ్వర్యంలో: పులివెందుల పట్టణ పరిధిలోని మెగా టూవీలర్స్ స్పేర్‌పార్ట్స్ వారి ఆధ్వర్యంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పానకం, వడపప్పు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబరు చంద్రమౌళి, వైసీపీ యూత్ కన్వీనరు మోట్నూతలపల్లి వేణుగోపాల్, బ్రాహ్మణపల్లి గోపీనాథ్‌రెడ్డి, రామాంజనేయులు, మహేంద్ర పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో: సింహాద్రిపురం మండలం నిడెల్ల ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సీతా రామ కల్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరైన మహోత్స వాలను వీక్షించారు. వేదపండితులు అనిల్ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో రాములోరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త లక్ష్మీనారాయణ, కమలనాధ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ వేడుకలు కన్నుల పండుగా ముగిశాయి. ఈ సందర్బంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

నల్లపురెడ్డిపల్లిలో: పులివెందుల-నల్లపురెడ్డిపల్లి గ్రామాల సరిహద్దు ప్రాంతంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని పొలిమేర పెద్దమ్మతల్లి ఆలయంలో బ్రాహ్మణపల్లెకు చెందిన వీరబోయిన చిన్నగంగయ్య ఆధ్వర్యంలో పానకం, వడపప్పు పంపిణీ చేశారు. గత 13ఏళ్లుగా చిన్నగంగయ్య ఏటా నవమి వేడుకలను నిర్వహిస్తూ భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ అసిస్టెంట ప్రాజెక్టు మేనేజరు ఆంజనేయులు, దేరంగుల ప్రశాంత్, సోములూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో: లింగాల మండల వ్యాప్తంగా గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయా రామాలయాలల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎగువ లింగాల గ్రామంలో వీరనారాయణమ్మ, వీరనారాయణరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో రాములోరి కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ కడప పార్లమెంటరీ సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

వేంపల్లెలో: వేంపల్లె మండల వ్యాప్తంగా గురువారం శ్రీరామ నవమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాలలో నవమి వేడుక ల సందడి నెలకొంది. ఈ సందర్బంగా వివిధ ఆలయాలు ముఖ్యంగా శ్రీరామాలయాలు భక్తులతో పోటెత్తాయి. అన్ని చోట్లా భక్తులకు వడపప్పు పానక పందేరం పంపిణీ చేశారు. స్థానిక సాయిబాబా గుడి వద్ద సాయి రజిత గ్యాస్ ఏజెన్సీ వారు పానకం, వడపప్పు అందజేశారు. సకాలంలో వర్షాలు కురవాలని, చీడపీడల నుంచి విముక్తి కల్పించాలని, ప్రకృతి కరుణించాలని, పాడిపంటలతో బోగభాగ్యాలతో, సిరిసంపదలతో తులతూగాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భక్తులు వేడుకున్నారు.

నేడు ఎస్సీ కమిషన్ చైర్మన్ కడపకు రాక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్సీ కమిషన్ నేడు కడపకు వస్తున్నట్లు వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వినోద్ కుమార్ ఒక ప్రకటన తెలిపారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చేరుకొని అధికారుల వెంట వేసుకొని అచ్చన్న మృతి పై చర్చించి మృతి చెందిన ప్రదేశానికి వెళ్లి అక్కడ పరిశీలించి తిరిగి ఆర్ అండ్ గెస్ట్ హౌస్ కు చేరుకొని అక్కడ అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించి తర్వాత ప్రజల చేత విన్నతులు స్వీకరించి అదే రోజు సాయంత్రం విజయవాడ కు బయలుదేరునన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామపంచాయతీలోని చలంపాలెం గ్రామంలో గురువారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా విశ్రాంత ఉద్యోగి పోలేపల్లి కృష్ణంరాజు అద్వర్యంలో రామాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు. గ్రామ ప్రజలు, రైతులు, కార్మికులు, కర్షకులు, విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళు జీవించాలని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. ప్రజలకు బెల్లం పానకం, వడపప్పు నైవేద్యం అందించారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ ప్రకారం శ్రీరాముడు మనకు ఆదర్శం అన్నారు. శ్రీరాముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భక్తి మార్గంలో నడచాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి రామచంద్రరాజు, శ్రీనివాసరాజు, ధనంజయరాజు, సాలవ సుబ్రమణ్యంరాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

దోమలపై యుద్ధం

విశాలాంధ్ర-పీలేరు: వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పీలేరు పట్టణంలో దోమలపై యుద్ధం చేయడం జరుగుతుందని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మసీదు వీధులలో పట్టణ పురవీధులలో పంచాయతీ సిబ్బంది చే దోమలపై ఫాగింగ్ చేయడం జరిగిందని తెలిపారు. పీలేరులో ఏ సమస్య వచ్చినా పంచాయతీ పరిధిలో పరిష్కరించడానికి తామెప్పుడు ముందుంటామని పీలేరు సర్పంచ్ హబీబ్ భాష తెలిపారు.ఎస్వి డీలక్స్ పోయే దారి మార్గంలో కల్వర్టును దెబ్బతిన్నడంతో ఆ వీధివాసులు తమ దృష్టికి తీసుకు వచ్చారని దానిని కూడా పరిశీలించి దెబ్బతిన్న కల్వర్టును మరమత్తు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-రాజంపేట: శ్రీరామనవమిని పురస్కరించుకుని డివిజనల్ అటవీ శాఖ కార్యాలయం వద్ద హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో గురువారం మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. మంచినీటితోపాటు గురువారం శ్రీరామనవమి సందర్భంగా పానకం కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు తాము ప్రతి ఏటా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని అన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు, డిసిసి బ్యాంక్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర-రాజంపేట : మండల పరిధిలోని వైబియన్ పల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ వినాయక అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆకు పూజ, వడమాల తదితర పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి అప్పలాచారి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సకల గుణాభిరాముడు, పితృవాక్య పరిపాలకుడు శ్రీరాముని ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

వాడ వాడలా శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గురువారం వాడవాడల ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు ప్రజలు ఆలయాల్లో వెళ్లి భక్తిశ్రద్ధలతో దేవునికి పూజలు చేశారు. ఎర్రమ రెడ్డి గారి పల్లెలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డిలు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఉత్సవంలో పాల్గొన్నారు. అనంతరం టోల్గేట్ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో సీతారామ కళ్యాణ ఉత్సవాలకు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ్ రెడ్డి కాంట్రాక్టర్ ఆంజనేయ రెడ్డి ఇండియన్ గ్యాస్ యజమాని వెంకట సుబ్బారెడ్డి సూరం సుబ్బారెడ్డి సోమశేఖర్ రెడ్డి చలమారెడ్డి నాగేందర్ రెడ్డి. కృష్ణయ్య పెంచల్ రెడ్డి ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండలంలోని శెట్టిపల్లి గ్రామం రెడ్డి మల్లువారి పల్లెకు చెందిన వెంకట రమణారెడ్డి రామచంద్ర ల మధ్య భూ తగాదా పై ఘర్షణ చోటు చేసుకోవడంతో ఈ ఘర్షణలో వెంకటరమణారెడ్డికి గాయాలైనట్టు పోలీసుల కు ఫిర్యాదు చేశారు. వివరాలలోకెళితే వెంకటరమణారెడ్డి రామచంద్రల మధ్య భూ విషయమై కొంతకాలంగా తగాదా ఉన్నట్లు తెలిపారు. ఈ విషయంపై పెద్ద మనుషులు పంచాయతీ నిర్వహించినట్లు తెలిపారు. గురువారం మామిడి తోపు వద్ద వెంకటరమణారెడ్డి కూలీలతో కంప వేస్తూ ఉండగా ఘర్షణ పడడంతో తలకు గాయాలయ్యాయి. గాయపడిన బాధితుడిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు తెలియజేశారు .విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కమనీయం సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-నందలూరు :: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని ఎగువ కుమ్మరి పల్లెలో మాజీ జెడ్పిటిసి ఎల్లటూరు శివరామరాజు, శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణలు మధ్య కమనీయంగా రమణీయంగా నిర్వహించారు. యాదగిరి రాజు, విజయలక్ష్మి, దంపతులు, సురేష్ రాజు, ఆశ దంపతుల ఉభయదారుల ఆధ్వర్యంలో కళ్యాణ వేదిక ను పూలతో సుందరంగా అలంకరించి సీతారామ, లక్ష్మణ, హనుమంతు ఉత్సవ విగ్రహాలను విగ్రహాలను కొలువు తీర్చి కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలు జారవిడిచారు. కళ్యాణ అనంతరం కళ్యాణ విందును భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు, టిడిపి నాయకులు చంద్రశేఖర్ రాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, రాష్ట్ర బీసీ నాయకులు శ్రీధర్ బాబు యాదవ్, తాటి సుబ్బరాయుడు, చామంచి పెంచలయ్య, వెంకటయ్య, సర్పంచ్ మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర-గాలివీడు: భూయాజమానితో సంభంధం లేకుండా కౌలు రైతులకు కౌలు కార్డులను మంజూరు చెయ్యాలని ఏపీ కౌలు రైతుల రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగారెడ్డి పేర్కొన్నారు.గురువారం గాలివీడులో పర్యటించిన అయన కౌలు రైతులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యజమాని అంగీకారం లేనిదే కౌలు కార్డు మంజూరు కాదనే నిబంధన వల్ల నిజమైన కౌలు రైతులకు గుర్తింపు కార్డు అందటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్రంలో సుమారు 26 లక్షల మంది కౌలు రైతులు ఉన్నా కేవలం 5వ వంతు గుర్తింపు కార్డులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేనందు వల్ల రుణాలు, రైతు భరోసా పథకాలు, కౌలు రైతుకు దక్కటం లేదని మండిపడ్డారు. కౌలు రైతు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కూడా అవకాశం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పండిన పంట అమ్ముకోలేక చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌలురైతులకు తగిన నష్టపరిహారం అందటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో రైతు రామాంజులు,మల్లయ్య,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ రణ బేరి మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: రాజ్యాంగ రక్షణ రణ బేరి మహాసభను జయప్రదం చేయలని వీసీకే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఏప్రిల్ 8వ తారీఖున మదనపల్లి పట్టణంలో బీటీ కళాశాల గ్రౌండ్ నందు జరుగు రాజ్యాంగ రక్షణ రణ బేరి మహాసభను జయప్రదం చేయాలని వీసీకే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు కోరారు. ఈ సందర్భంగా ఆయన నేడు బాస్ నాయకులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు నుండి లక్షల కోట్ల పెట్టుబడితో నిర్మించుకుంటూ వచ్చిన 339 ప్రభుత్వారంగా సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం జరిగిందని దీంతో దేశ ఆర్థిక వ్యవస్థకు జీవనాడులుగా ఉన్న స్టీలు పెట్రోలియం, గ్యాస్, విద్యుత్, మైనింగ్, ఎయిర్ పోర్టులు ,బొగ్గు, టెలికాం, షిప్పింగ్, రవాణా ఎలక్ట్రికల్ ఇతర అనేక రకాల భారీ ప్రభుత్వ రంగ సంస్థలు దేశంలో కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాం గాన్ని మార్పు చేసి మను స్మృతి ని రాజ్యాంగంగా తీసుకొచ్చేదానికి ప్రయత్నిస్తున్న కుట్రలను భగ్నం చేయడానికి" వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ రణ భేరి" మహాసభను నిర్వహిస్తున్నట్లు వీరు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు, చిదంబరం ఎంపీ తోల్ తిరుమావళవన్, ప్రజా యుద్ధ నౌకర్ గద్దర్ ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తోపాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి బహుజన మేధావులు హాజరవుతారని కావున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు అంబేద్కర్ వాదులు హాజరై విజయవంతం చేయాలని వీరు కోరారు. పాల కుంట చౌడప్ప, సాదు రామాం జలు ,గడియారపు గణేష్, రాజేష్, వేణుగోపాల్, సాయికుమార్, కిషోర్ నాగరాజు పాల్గొన్నారు.

చంద్రబాబును సత్కరించిన గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా ఘనంగా సత్కరించారు. నేల ఈనిందా.. ఆకాశం గర్జించిందా అన్న విధంగానాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నందు టిడిపి ఆవిర్భావ సభకు పోటెత్తిన జనం పోటెత్తడం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు వచ్చినట్లుగా ఉందని గాజుల ఖాదర్ భాషా అన్నారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వం పై ప్రజలు పూర్తిగా విసుగు చెందారని దాని ఫలితమే నలుగురు శాసనమండలి సభ్యుల గెలుపు అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న పరిస్థితి చుస్తుంటే నూట డబ్బై అయిదు కి నూట డబ్బై అయిదు సీట్లు టీడీపీ గెలిచే అవకాశం ఉందని అన్నారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అమీర్ బాబు పాల్గొన్నారు.

గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు టంగుటూరి వెంకట సుబ్రమణ్యం శెట్టి మరియు బ్రదర్స్ అధ్వర్యంలో రాములవారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అలాగే బజార్ వీధి కామిశెట్టి సుమన్ సునీల్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు అలంకారాలు నిర్వహించారు. శింగనమల వీధి లోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం పూజలు అలంకారాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారినీ దర్శించి కాయ కర్పూరము సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

ఆదర్శమూర్తి శ్రీరామచంద్రుడు :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కష్టాలెన్ని ఎదురైనా ధర్మాన్ని విడిచిపెట్టని శ్రీరామచంద్రుడిని ప్రజలందరూ ఆదర్శం గా తీసుకోవాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఎన్ జి ఓ కాలనీలోని రామాల యంలో శ్రీరామ నవమి సంధర్భంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం లో శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు స్వాగతం పలికి ఎం ఎల్ ఏ చేత పూజలు గావింపచేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలు, సంక్షోభాలు ఎదురయినప్పుడు వాటికి భయపడి పారిపోకుండా ఎలా విజయాలు సాధిం చవచ్చో శ్రీరాముడు లోకానికి చాటి చెప్పారన్నారు. శ్రీరాముని దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మదన మోహన్ రెడ్డి, మహేష్ రెడ్డి, లయన్ యర్రపురెడ్డి బ్రహ్మ నందరెడ్డి, రామచంద్రయ్య, జయ చంద్రారెడ్డి, నరేంద్రరెడ్డి, నరసరాజు, శ్రీనివాసులు,చక్రపాణి పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీగా గెలిచిన ఎర్రసైనికుడి పదవీ విరమణ

విశాలాంధ్ర-పీలేరు: రెండుసార్లు పిడిఎఫ్ ఎమ్మెల్సీ గా గెలిచిన ఎర్రసైనికుడు యండ పల్లి శ్రీనివాసులు రెడ్డి పదవి విరమణ చేయనున్నారు. ఎర్రసైనికుడైన శ్రీనివాసులు రెడ్డి నైజం ముక్కుసూటిగా మాట్లాడడం, అధికారి ఎంతటి వాడైనా పనిచేయించుకునే సామర్థ్యం కలవాడు,యుటిఎఫ్ సంఘంలో ఉన్నా, పిడిఎఫ్ ఎమ్మెల్సీ గా ఉన్నా ఉపాధ్యాయుల వెన్నంటి ఉన్నవాడు.హంగు ఆర్భాటం లేకుండా సాదాసీదాగా ఉండే నైజం కలవాడు.ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు జిల్లాల పట్టభద్రులకు చిరపరచితుడు,రెండుసార్లు పిడిఎఫ్ ఎమ్మెల్సీ గా గెలిచిన ఎర్రసైనికుడు ఆమరణ నిరాహారదీక్షలు చేసి సమస్యలు పరిష్కరించిన నేత ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి పదవీ విరమణ శుభాకాంక్షలు. అలాంటి నేత,ఎర్రసైనికుడు యండపల్లి శ్రీనివాసులు రెడ్డి కి లాల్ సలాం చేయాలి.

వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-కలికిరి: స్థానిక పట్టణంలోని రెడ్డివారి పల్లె నందు శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక రెడ్డివారిపల్లె నందు సర్పంచ్ ఎడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ రెడ్డి వారి అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణోత్సవం హిందూ సంప్రదాయ పద్ధతిలో మంగళ వాయిద్యాలు నడుమ, పూల తోరణాలతో, శాస్త్రతంగా జరిపించడం జరిగింది. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానాలు, నిర్వహించారు. భక్తులు పిల్లలు సైతం కళ్యాణాన్ని తలకించి ఆనంద ఉత్సాహాలకు గురయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్డి వారి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణార్థం శ్రీరాముడు ధర్మ పరిపాలనార్థుడని కనుక శ్రీరామనవమి సందర్భంగా మండలములోని ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో విధాలు వెదజల్లాలని భక్తులపై ఆ దేవదేవుడు శ్రీరామచంద్రుని చల్లని దీవెనలు ప్రతి ఒక్కరి మీద ఉండాలని కోరారు. అదేవిధంగా మండలంలోని గ్రామ గ్రామాలలోనూ శ్రీరామనవమి సందర్భంగా ప్రతి రామాలయంలోనూ అభిషేకాలు వివాహాలు తీర్థప్రసాదాలు అన్నదానాలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

అవినీతి ఆరోపణలపై ఆధారాలు చూపండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -మదనపల్లి : తెలుగుదేశం పార్టీ నాయకులు అవినీతి ఆరోపణ కాకుండా ఆధారాలతో చర్చకు రావాలని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా సవాల్ విసిరారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలుగుదేశం పార్టీ నాయకులు నారా లోకేష్ నిర్వహించిన యువగలం పాదయాత్ర సందర్భంగా నాపై కొన్ని ఆరోపణ చేశారని అన్నారు . దానికి నేను సమాధానం కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. మాకు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అక్కడ ఉండడంతో కొందరు తిరిగి మాపై ఆరోపణ చేయడం జరిగిందన్నారు . మా ఎంపి గారి పైన కూడా లోకేష్ తప్పుడు ఆరోపణ చేయడంతో చర్చకు తంబాలపల్లికి రావాలని లోకేష్ విసిరిన సవాల్ స్వీకరించి అక్కడికి వెళ్ళడం జరిగిందన్నారు. అయితే లోకేష్ తంబాలపల్లి కి రాలేదని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ లో చేసిన అవినీతి అక్రమాల పై విచారణ జరుగుతుందని త్వరలో ఆధారాలతో నిరూపిస్తామని నిరూపించి జైలుకు పంపిస్తామన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణ మారి విలువలు కలిగిన రాజకీయాలు చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం డి సి చైర్మన్ సమీ మస్లాం మున్సిపల్ చైర్మన్ మనూజా రెడ్డి వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి వైయస్సార్ పార్టీ నాయకులు వెలుగు చంద్ర వెల్లే రెడ్డి ప్రసాద్ ఆనంద్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా మంచి నీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మంచినీటి చలివేంద్రాన్ని గురువారం మన్నూరు సిఐ పుల్లయ్య. నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబుసూర్య నారాయణ లు ప్రారంభించారు. శ్రీరామనవమి సందర్భంగా తొలిరోజు ప్రజలకుబెల్లం పానకాన్ని సిఐ పుల్లయ్య. సర్పంచ్ జంబు సూర్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వేసవికాలం కావడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ సమీపంలో మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు మంచినీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంబ సూర్యనారాయణ ఏఎస్ఐ నాయక్. హెడ్ కానిస్టేబుల్ రహీం పోలీసులు దర్బార్ భాష పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రం లోని స్థానిక కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఈసందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆధ్వర్యంలో పౌరోహితులు నాగఫణి కిషోర్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు సీతారాముల దర్శనానికి బారులు తీరారు.శ్రీరామ నవమికి సాంప్రదాయ బద్దంగా పంపిణీ చేసే పానకం,వడపప్పును భక్తులకు అందించేలా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.శ్రీ వెంకటేశ్వర వైద్యశాల నిర్వాహకులు డా.పుల్లా రెడ్డి, ప్రవంతి రెడ్డి సౌజన్యంతో డీలర్ వెంకటరమణారెడ్డి, పార్వతి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాలను వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,సర్పంచ్ లక్ష్మీదేవమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు.దాదాపుగా ఆలయానికి వచ్చిన వెయ్యిమందికి పైగా భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

పర్యావరణ సమతుల్యతకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-రాజంపేట : పర్యావరణ సమతుల్యతకు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన అవసరము ఎంతైనా ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అధికారి డాక్టర్ ఎల్ రాజ మోహన్ రెడ్డి సూచించారు. వారం రోజులపాటు జరిగే ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లో భాగంగా ఎన్టీఆర్ కాలనీలోని పాఠశాల యందు మొక్కలు నాటారు. ఇంతకు మునుపు పాఠశాలలో ఉన్న మొక్కలకు పాదులు తీసి నీటిని పోశారు. ఈ సందర్భంగా రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ అధికారి వెంకట నరసయ్య మాట్లాడుతూ పర్యావరణ వ్యవస్థలో సమతుల్యాన్ని పాటించాలంటే మొక్కలు నాటాలని సూచించారు. కాలనీ నందు ప్రజలకు మొక్కల సంరక్షణ మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం : మండలములోని గువ్వలచెరువు గ్రామములోని మెడికల్ షాప్ శంకర్ నాయుడు ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. స్థానిక నాయుకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి గురువారం సాయంత్రం శంకర్ నాయుడుని పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు, త్వరగా పూర్తి స్థాయిలో ఆరోగ్యవంతులుగా రావాలని ఆకాంక్షించారు.

పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రామాపురం: పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్ట్ ఇన్స్పెక్టర్ రెడ్డి భాష సబ్ పోస్ట్ మాస్టర్ జి శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని రామాపురంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఉప పోస్ట్ ఆఫీస్ లను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాపురం నందు సబ్ పోస్ట్ ఆఫీస్ లేకపోవడంతో ప్రజలు సేవలకు దూరంగా ఉన్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఇక్కడ సేవలను ఉపయోగిం చుకోవచ్చు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు. బ్యాంకులు అన్ని దగ్గర్లో ఉన్నందున ఈ కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలు ఈ పోస్ట్ ఆఫీస్ నందు డిపాజిట్లు చేసుకోవచ్చని అన్నారు. ఈ సబ్ పోస్ట్ ఆఫీస్ నీలకంఠరావుపేటలో ఉన్నందున మండల ప్రజలు అక్కడికి వెళ్ళలేక ఆ ప్రాంత ప్రజలే సద్వీలో చేసుకుంటు ఉన్నారని. ప్రస్తుతం మండల హెడ్ కోటర్స్ లో సబ్ పోస్ట్ ఆఫీస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది గోపీనాయక్. కృష్ణ నాయక్ .ఆంజనేయులు. రియాజ్ అహ్మద్. సురేష్. నాగభూషణ్ రెడ్డి. వెంకటరామరాజు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేలి మానవతా సేవా సంస్థ సభ్యులు ఈరోజు రాజంపేట శ్రీ గంగరాజు లక్ష్మి మోహన్‌ని వారి నివాసంలో కలిసి సన్మానించడం జరిగింది. గంగరాజు లక్ష్మి మోహన్ ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనం కొరకు ఆయన వంతు సాయంగా 5వేల రూపాయలు విరాళంగా ప్రతి సంవత్సరము ఉపకార వేతనం ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మునిరావు రంగారెడ్డి శ్రీనివాసులు రెడ్డి జాని మానవత సభ్యులు పాల్గొన్నారు.

భార్యపై భర్త దాడి

విశాలాంధ్ర-మదనపల్లి : భార్యపై భర్త దాడికి పాల్పడ్డ సంఘటన గురువారం మొలకల చెరువు మండలంలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి మొలకలచెరువు ఎస్ఐ డివైస్ స్వామి కథనం మేరకు వివరాలు.. మండలంలోని ఏసు వారి పల్లికి చెందిన భాస్కర్ తన భార్య రాధమ్మ 46ను కర్రతో తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. స్థానికుల సాయంతో కుటుంబ సభ్యులు ఆమెను 108 వాహనములు చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు ఆమెకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటోందని ఎస్సై తెలిపారు.

కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం : మండలములోని బండపల్లె టోల్ ప్లాజా దగ్గర శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర శ్రీప్రభకర్ ఇండియన్ గాస్ అధినేత చింతల సుబ్బారెడ్డి, చలమ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ రామాపురం మండలములోని బండపల్లి, చిట్లూరు,హసనపురం, కుమ్మరపల్లి నాలుగు గ్రామ పొలిమేరల్లో శ్రీ అభయహస్త ఆంజనేయ స్వామి దేవస్థానము వెలచడం, ఆంజనేయ దేవస్థానమునకు సమీపములో కంభరాయుని కొండమీద శ్రీమహావిష్ణువు మరియు శివుని దేవాలయలు ఉండడంతో ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి, మహా శివరాత్రి, హనుమాన్ జయంతి మరియు శ్రీరామనవమికి ఈ ప్రాంతము భక్తులతో కిటకిటలాడుతు ఉంటుంది అని అన్నారు. సీతారాముల కళ్యాణం సకల శుభాలకు సోపానమని శ్రీరామచందుని కరుణాకటక్షాలలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ,వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

వేసవి దాహార్తిని తీర్చడానికి ముందుకు రావాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రస్తుతం వేసవి కాలంలో ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చదానికి దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రముఖ వైద్యులు డా బయారెడ్డి పేర్కొన్నారు. వేసవి కాలంలో ప్రజలకు దాహం తీర్చలేని సంకల్పంతో గురువారం రాయచోటి పట్టణంలోని పలు ప్రాంతాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్వర్యంలో అధ్యక్షులు షేక్ మహమ్మద్ అధ్వర్యంలో దాతల సహకారంతో పట్టణంలో నాలుగు ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు హరినాథ్ రెడ్డి,ఉపాధ్యక్షులు శివారెడ్డి, మట్లి సర్పంచ్ నాగార్జునాచారి, అశోక్ రెడ్డి, కిషోర్ ల ఆర్థిక సౌజన్యంతో 4 చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా బయారెడ్డి మాట్లాడుతూ నిస్వార్థ సేవకు మారు పేరు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అన్నారు. ఆ సంస్థ అధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ప్రముఖ వైద్యులు డా మహేశ్వర్ రాజు, యస్ ఐ మహమ్మద్ రఫీ లు అన్నారు. రాబోవు రోజుల్లో ఎండలు తీవ్రరూపం దాల్చుతున్న దృష్ట్యా దాతల సహకారంతో పలు చోట్ల చలివెంద్రలను ఏర్పాటు చేసి వేసవి దాహం తీర్చదానికి తోడ్పదాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రత్నమాఆచారి,జోన్ చెర్మన్ కుసుమాకర్, నారాయణ రెడ్డి, రెడ్డిశేఖర్ రెడ్డి,కిషోర్ కుమార్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఆనంద్,లోకేష్,పరమేష్, రామయ్య,భాను, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సీతా రాముల కల్యాణోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: మండ లం లోని కురవంక గ్రామ పంచాయతీ నందు గల రామాలయం ఆలయంలో సీతా రాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహిం చారు. గురువారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా కురువంకలోని అమ్ములు స్వగృహం నుండి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన భార్య పార్వత మ్మ వారి కుమారుడు శశి కుమార్ కోడలు లావణ్యలను మంగళ వాయిద్యాల నడుమ రామాలయ దేవాలయం వరకు సాంప్రదాయ బద్ధంగా సీతారాముల కళ్యాణోత్సవానికి ఆహ్వానించారు.. రామాలయం ముందు సర్పంచ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ రాముడి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం నూతనంగా నిర్మించబడిన శ్రీ రామ భజన మందిరం నందు సీతారాముల కల్యాణోత్సవంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నూతన వధూవరులైన శశి కుమార్ లావణ్య లతోపాటు అమ్ములు బాబు లిద్దరు కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఆలయ పూజారి చే సంప్రదాయబద్ధంగా సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. సీతారాములకు చదివింపుల అనంతరం కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులకు ప్రసాదాలు అందజేశారు.. సీతారాముల కళ్యాణ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన కురువంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన భార్య మాజీ సర్పంచ్ పార్వతమ్మ వైఎస్ఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి మోహన్ రెడ్డి,మాజీ రైల్వే రమణ, శ్రీనివాసులు, అమ్ములు, బాబులకు కండువాలు కప్పి పూలమాలవేసి సన్మానించారు. అంతకముందు సర్పంచ్ తనయుడు శశికుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని ప్రతి కుటుంబానికి సీతారాములు ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగే ఈ కళ్యాణోత్సవానికి కుటుంబ సభ్యులతో కలిసి కళ్యాణోత్సవం లో తాము పాల్గొనడం శ్రీరాముడి వరంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, సతీష్ ,నారాయణ, కురువంక కుమార్, మోహన ,చుక్కమ్మ ,కుమార్ ,ఇమ్రాన్ ,సునీల్ లతోపాటు స్థానిక పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం మదనపల్లి మండలంలో జరిగింది. ఘటనపై రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు.. మదనపల్లి సత్యసాయి కాలనీకి చెందిన దంపతులు అబ్దుల్లా 48 సత్తాజ్ 40 సిటీఎంలోని ఓ ఆధార్ సెంటర్ వద్దకు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బైకులో వస్తుండగా, మార్గమధ్యంలోని సిటీఎం స్పిన్నింగ్ మిల్లు వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తి తెలియని వాహనం బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో మూగివాడైన అబ్దుల్లా అతని భార్య సర్తాజ్ 40 తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని 108 సిబ్బంది హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో సర్తాజ్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్లు ప్రథమ చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతికి రిఫర్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

ఐఎన్టీఎస్ఓ ఒలింపియాడ్లో ఆలిండియా నెం.1గా శ్రీ చైతన్య విజయభేరి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దేశవ్యాప్తంగా 3 నుండి 10వ తరగతి విద్యార్థులకు జరిగిన ఐఎన్టీఎస్ఓ పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ తిరుగులేని ఆధిపత్యాన్ని చాటింది. ఆలిండియా లెవెల్లో ఐఎన్టీఎస్ఓ 150 ల్యాప్‌టాప్‌లను ప్రకటించగా అత్యధికంగా 96 (64 శాతం) మంది శ్రీచైతన్య విద్యార్థులు ల్యాప్టాప్లను గ్రాండ్ ప్రైజ్లుగా సాధించారని ఐఎన్టీఎస్ఓ 750 ట్యాబ్లను ప్రకటించగా అత్యధికంగా 472 (63శాతం) మంది శ్రీచైతన్య విద్యార్థులు ట్యాబ్లను సాధించారని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. దేశవ్యాప్తంగా మరే ఇతర విద్యాసంస్థ ఇంతటిఅత్యుత్తమ ఫలితాలు సాధించలేదని, ఈ ఫలితాల ద్వారా భారతదేశంలో శ్రీ చైతన్యయే నెం.1 అని మరోమారు నిరూపించిందని ఆమె తెలిపారు. ఇంతటి ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను శ్రీ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డా. బి.యస్. రావు అభినందించారు. అదేవిధంగా 107 మంది విద్యార్థులు టాప్ 5 ర్యాంకులను 2144 మంది విద్యార్థులు మెడల్స్ను సాధించారని ఎ.జి.ఎమ్. డి. రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ ఐఎన్టీయస్ఓ ఫలితాలలో ఇంతటి ఘన విజయం సాధించడానికి శ్రీ చైతన్య స్కూల్ సి-బిపియల్, యమ్.పి.యల్., ఐకాన్, సి-బ్యాచ్, ఎస్-బ్యాచ్, మెడికాన్ మరియు టెక్నో వంటి పటిష్ఠమైన అకడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్ అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు కారణమని ఆమె వివరించారు.

బ్రహ్మోత్సవాలకు ఏకశిలానగరం ముస్తాబు

- పురాతన చారిత్రక ప్రాశస్త్యం- శాస్త్రోక్తంగా అంకురార్పణ- నేడు ధ్వజారోహణం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్టలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయం వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ ఆలయానికి పురాతన, చారిత్రక ప్రాశస్త్యం ఉంది. ఒకే శిలపై సీతారామ లక్ష్మణ దేవతామూర్తులు ఉండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలానగరం అని కూడా అంటారు. మార్చి 31 నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు జరుగనున్న వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు. అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేశారు. సాయంత్రం 6 నుండి అర్చకుల వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి విష్వక్సేన పూజ, కలశం ప్రతిష్ట, కలశపూజ, వాసుదేవ పుణ్యాహవచనం, కంకణధారణ చేశారు. అనంతరం పుట్టమన్ను సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కంకణభట్టార్ శ్రీ కెహెచ్.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

మార్చి 31న ధ్వజారోహణం: మార్చి 31వ తేదీ శుక్రవారం ఉదయం 8 నుండి 9 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది. సాయంత్రం 3 నుండి 5 గంటల వరకు కవి సమ్మేళనం, రాత్రి 7 నుండి 9 గంటల వరకు శేష వాహనసేవ నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపరింటెండెంట్లు వెంకటేశయ్య, శ్రీ ఆర్పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పోతన భాగవతం కవిసమ్మేళనం: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం వద్ద నిర్వహించిన పోతన భాగవతం కవి సమ్మేళనం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోతన సాహిత్య పీఠం కార్యదర్శి నారాయణ రెడ్డి 'రుక్మిణి సందేశం', డా.బి.గోపాలకృష్ణ శాస్త్రి 'శ్రీరామ జననం', డా.కె.సుమన 'సీతారామ కళ్యాణం', పి.శంకర్ 'భక్తరసం', వి.చిన్నయ్య 'కుచేలోపాఖ్యానం', ఎం.లోకనాథం 'శరణాగతితత్వం' అనే అంశాలపై ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి శ్రీ రాజగోపాల్ రావు, ప్రాజెక్టు అధికారి శ్రీమతి విజయలక్ష్మి, ఏఈఓ శ్రీ శ్రీరాములు, ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చరిత్ర: పురాణాల ప్రకారం ఆలయ చరిత్ర ఇలా ఉంది. శ్రీమహావిష్ణువు త్రేతాయుగంలో శ్రీరామచంద్రునిగా అవతరించాడు. సీతాలక్ష్మణ సమేతుడై దండకారణ్యంలో సంచరిస్తుండగా సీతాదేవి దప్పిక తీర్చేందుకు భూమిలోనికి బాణం వేయగా నీరు బుగ్గ పుట్టింది. అదే ఒంటిమిట్ట రామతీర్థం అయింది. సీతాన్వేషణ కోసం జాంబవంతుడు సహకరించాడు. ఆ జాంబవంతుడు సేవించిన సీతాలక్ష్మణ సమేత శ్రీ రామచంద్రుడే ఒంటిమిట్ట గుడిలో కొలువై ఉన్నాడు.

శాసనాల ప్రకారం : ఈ ఆలయాన్ని మూడు దశల్లో నిర్మించారని, 14వ శతాబ్దంలో నిర్మాణం ప్రారంభమై 17వ శతాబ్దంలో పూర్తయిందని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. ఉదయగిరిని పాలించిన కంపరాయలు ఈ ప్రాంతంలో ఒకసారి సంచరిస్తాడు. వేట మీద జీవనం సాగించే వంటడు, మిట్టడు ఇక్కడికొచ్చిన కంపరాయలకు, ఆయన పరివారానికి శ్రీరాముడు సృష్టించిన బుగ్గనీటితో దప్పిక తీరుస్తారు. వీరిరువురి కోరికపై కంపరాయలు ఆలయాన్ని నిర్మించి ఒంటిమిట్ట గ్రామాన్ని ఏర్పాటుచేస్తాడు. క్రీ.శ 1356లో బుక్కరాయలు ఈ ఆలయాన్ని ప్రారంభించాడు. ఆ తరువాత కాలంలో విజయనగరరాజులు, మట్లిరాజులు క్రమంగా గుడికి అంతరాళం, రంగమంటపం, మహాప్రాంగణం, గోపురం, రథం నిర్మించారు. ఒంటిమిట్ట చుట్టుపక్కల గ్రామాల రాబడిని ఆలయ కైంకర్యాలకు వినియోగించారు. వావిలికొలను సుబ్బారావు భిక్షాటన చేసి విరాళాలు సేకరించి ఆలయానికి పూర్వ వైభవం తెచ్చారు.

రాములవారిపై సాహిత్యం : ఎందరో మహాకవులు తన సాహిత్యం ద్వారా శ్రీరామచంద్రుని కరుణకు పాత్రులయ్యారు. పోతన ఇక్కడే భాగవతాన్ని అనువదించినట్టు తెలుస్తోంది. అయ్యలరాజు తిప్పయ్య ఒంటిమిట్ట రఘువీర శతకం చెప్పారు. రామభద్రుడు 'రామాభ్యుదయం' రచించారు. నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని వరం పొంది వరకవి అయ్యారు. ఉప్పు గొండూరు వేంకటకవి ఒంటిమిట్ట రశరథరామ శతకం చెప్పారు. వావిలికొలను సుబ్బారావు ఆంధ్రవాల్మీకి రామాయణాన్ని మందర వ్యాఖ్యతో రచించారు. తాళ్లపాక అన్నమయ్య రామునిపై పలు సంకీర్తనలు ఆలపించారు.

దశాబ్దాల డిమాండ్ కు మోక్షం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆదర్శ గ్రామంగా వండాడి ని తీర్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు చిన్నమండెం మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతం ముసల్ రెడ్డి పేర్కొన్నారు. దశాబ్దాలుగా శ్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్న యర్రగట్లవాండ్ల పల్లెకు చెందిన సుగాలీలకు, రజకులకు రాయచోటి శాసన సభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు పడమాటికోన దేవనాథరెడ్డి, మండల రెవిన్యూ అధికారుల సహకారంతో శ్మశానవాటిక కోసం స్థలం కేటాయించడం జరిగినదన్నారు. స్థలం చుట్టూ సొంత నిధులతో కంచె కూడా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమకు స్మశాన వాటిక కోసం స్థలము మంజూరు చేయిచ్చిన సర్పంచ్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడే రాయచోటి న్యాయవాదుల సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంఘం సూచనల మేరకు రాయచోటి న్యాయవాదుల సంఘం ఎన్నికలు శుక్రవారం ఉదయం 10 .30 గంటల నుంచి సాయంత్రం నాలుగు 4.30 గంటల వరకు జరగబోతున్నాయి . న్యాయవాదుల సంఘం రెండు ప్యానల్ లు పోటాపోటీగా తలపడుతున్నాయి. సీనియర్ న్యాయవాది కే. నాగిరెడ్డి అధ్యక్షుడుగాను నాగిరెడ్డి ప్యానెల్ లో ఉపాధ్యక్షులుగా కే రాజ్ కుమార్ రాజు ప్రధాన కార్యదర్శిగా ఉదయగిరి రామాంజనేయులు సహాయ కార్యదర్శిగా టి వెంకటరమణ ట్రెజరర్ గా దేవపట్ల నాగమునయ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా వేముల సిద్దయ్య లైబ్రరీ సెక్రటరీగా ఆదిరెడ్డి నాయక్ ఉన్నారు, ప్రత్యర్థి ప్యానల్ గా కె రవిశంకర్ అధ్యక్షుడు గాను ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శిగా నాగమల్లు సహాయ కార్యదర్శిగా వెంకటాద్రి ట్రెజరర్ గా వీరభద్ర స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా రాంకుమార్ లైబ్రరీ సెక్రటరీగా వెంకటరమణమూర్తి బరిలో ఉన్నారు. బారసోసియేషన్ న్యాయవాదులుగా 100 మంది పైగా ఉండగా వారిలో 74 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు . రాయచోటి బార అసోసియేషన్ లో 1976 నుండి 47 సంవత్సరాలు పాటు న్యాయవాద వృత్తుల కొనసాగుతున్నారు ఎన్నికల ఫలితాలు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రకటించాలని తెలియజేశారు.

మహిళా రైతును కాటేసిన విష సర్పం

పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మదనపల్లి: పొలం పనులు చేస్తున్న ఓ మహిళ రైతును విశ్వసర్పం కాటేసిన సంఘటన గురువారం పుంగనూరు మండలంలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి బాధ్యతరాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని చంద్రమాకులపల్లి పంచాయతీ ఒంటిమిట్టకు చెందిన రాజేష్ భార్య దీపిక 28, ఊరికి సమీపంలోనే వ్యవసాయ పొలంలో పొలం పనులు చేస్తుండగా విష సర్పం కాలిపై కాటేసింది. తీవ్ర అస్వస్థతకు గురైన బాధితురాలిని వెంటనే కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు వాహనంలో హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సలు అందించిన ఆసుపత్రి అత్యవసర విభాగం వైద్యులు, ఆమె పరిస్థితి మరింత చినించడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతికి వెళ్లాలని సూచించడంతో వారు పుంగనూరు మాడి చెరువు దగ్గర ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగానే ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

రామరాజ్యం చంద్రబాబు తోనే సాధ్యం

-టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల

విశాలాంధ్ర-నందలూరు: శ్రీరాముని రాజ్యం నారా చంద్రబాబునాయుడుతో సాధ్యమవు తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు అన్నారు గురువారం శ్రీరామనవమి పునస్కరించుకొని నందలూరు మండలం ఇసుకపల్లిలో శ్రీరాముని కళ్యాణం రంగ రంగ వైభవంగా జరిగింది ఈ కళ్యాణ మహోత్సవానికి బత్యాల చెంగల్ రాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుందని అన్నారు. ఈ నాలుగు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదు సంక్షేమం లేదన్నారు అరాచకాలు మర్డర్లు మానభంగాలు భూదందాలు ఆంధ్ర రాష్ట్రంలో విచ్చలవిడిగా జరుగుతున్నాయి అన్నారు రైతులకు గిట్టుబాటు ధర లేదు. సబ్సిడీ విత్తనాలు లేవు రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ, కాపు ఓ బి సి కార్పొరేషన్లను నీరు కరిచారు అన్నారు. యువత ఉద్యోగ అవకాశాలు లేక విదేశాలకు వలసలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులకు సరైన వసతులు లేక రియంబర్స్మెంట్ అందక అనేకమంది విద్యార్థులు చదువులు దూరమై మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని అన్నారు రాష్ట్రంలో రామరాజ్యం రావాలన్నా రామ స్వరాజ్యాన్ని చూడాలన్న మళ్లీ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుంటే తప్ప మనకు రామరాజ్యం రాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సుబ్బరాయుడు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుండు సురేష్, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్, పాటూరు గ్రామ అధ్యక్షులు ముమ్మడిశెట్టి రమేష్, నాయకులు బుర్ర సుబ్బరాయుడు, రాము యాదవ్, బాబు ,భరత్, నరేష్ ,నాగార్జున, రాజా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వేసవి కాలం కావడంతో మండల పరిధిలో ఎండలు మండుతున్నాయి. నిత్యం ప్రజలు తమ పనుల మీద గ్రామ సచివాలయంకు వస్తుండటంతో గ్రామ సర్పంచ్ చింతం ముసల్ రెడ్డి సూచనలతో సచివాలయ సముదాయంలో ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సచివాలయంకు వచ్చే ప్రజలు, సిబ్బంది వేసవి కాలంలో త్రాగునీటి కి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతం ముసల్ రెడ్డి, పంచాయితీ సెక్రటరీ సునంద, మహిళా కానిస్టేబుల్, మరియు ఇతర సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

మృతుడు కర్ణాటక వాసిగా గుర్తింపు

విశాలాంధ్ర-మదనపల్లి : ఈతకు వెళ్లి బాలుడు మృత్యువాత పడ్డ సంఘటన గురువారం కురబలకోట మండలంలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి ముదివేడు పోలీసులు మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం ముల బాగులకు చెందిన దంపతులు నారాయణస్వామి శారద బ్రతుకుతెరువు నిమిత్తం రెండేళ్ల కిందట కురబలకోట మండలంలోని కంటేవారిపల్లెకు వచ్చారు. స్థానికంగా కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తు పిల్లలను స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. ఈ క్రమంలో నారాయణస్వామి కుమారుడు జయంత్ 13 స్థానికంగా ఉన్న రాయుని చెరువుకు స్నేహితులతో కలసి ఈతకు వెళ్లినట్లు తెలిసింది. చెరువులో ఈత ఆడుతుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి బాలుడు గల్లంతయ్యాడు. అక్కడే ఉన్న స్థానికులు, రైతులు నీట మునిగిన బాలుని వెలికి తీసెలోపే చనిపోయాడు. సమాచారం అందుకున్న ముదివేడు పోలీసులు సంఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచిన అనంతరం, మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుకుమార్ తెలిపారు. బిడ్డ మృత్యువాత పడడంతో ఇక మాకు దిక్కువరం టు తల్లిదండ్రులు గుండెలవిసేలా విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు.



దాల్మియాలో ఘనంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర -మైలవరం : మండల పరిధిలోని చిన్నకొమెర్ల గ్రామం వద్ద ఉన్న దాల్మియా సిమెంట్ పరిశ్రమలో గురువారం ఉదయం శ్రీరామనవమి సందర్భంగా 12 వ వార్షిక బ్రహ్మోత్సవాలు, సీత రాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగిందని పరిశ్రమ ప్రజా సంబందాల అధికారి జయరామ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఉత్సావాలు ఉగాది పర్వదినం నుండి మొదలు కొని నేటి శ్రీరామనవమి వరకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం స్వామివారికి అభిషేకం, అలంకరణ, అంకురాపన మరియు హెూమాలు చేయడం జరిగిందనీ పేర్కొన్నారు. కల్యాణ మహెూత్సవ కార్యక్రమంనకు ప్లాంట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా, కుంజిత ముఖేష్ దంపతులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం, 1500 మంది భక్తులకు అన్నదానం వడ్డించడం వంటి కార్యక్రమం లో పాల్గొనడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సాంబశివరాజు ఆధ్వర్యంలో జరిగిందని చెప్పారు.అనంతరం ఉత్సావ విగ్రహాలతో పరిశ్రమలో మరియు కాలనిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ రావు దంపతులు, సాంబశివ రాజు, పండితులు అవదేశ్, అధిక సంఖ్యలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

ఆసక్తిగా సాగిన కలెక్టర్ వర్సెస్ ఎస్పీ జట్ల మధ్య క్రికెట్

- టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్పీ టీం
- బ్యాటింగ్ లో ఆకట్టుకున్న కలెక్టర్, ఎస్పీలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నిత్యం విధి నిర్వహణలో బిజీగా గడిపే వారికి క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గి, శారీరక ధృఢత్వం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. కలెక్టర్ వర్సెస్ ఎస్పీ జట్ల మధ్య గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పోలీస్ పెరేడ్ మైదానంలో క్రికెట్ మ్యాచ్ ను నిర్వహించారు. ఈ పోటీలో రెవెన్యూ టీంకు కలెక్టర్ గిరీషా పి.ఎస్ కెప్టెన్‌గా వ్యవహరించగా పోలీసు టీమ్‌కు సంబంధించి ఎస్పీ హర్షవర్ధన్ రాజులు కెప్టెన్ లుగా వ్యవహరించారు. టాస్ గెలిచిన ఎస్పీ బ్యాటింగ్ ఎంచుకున్నారు. ఈ క్రికెట్ మ్యాచ్ చివరి వరకు ఆసక్తికరంగా కొనసాగింది. మొదటగా ఎస్పీ టీం బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 222 పరుగులను సాధించింది. లిఆ తర్వాత 223 పరుగుల లక్ష్యంతో ఆటను ప్రారంభించిన కలెక్టర్ టీమ్ అన్ని వికెట్లు కోల్పోయి 112 పరుగులు సాధించింది. దీంతో 111 రన్ ల తేడాతో కలెక్టర్ టీమ్ ఒటమిని చవిచూసింది. కలెక్టర్ టీమ్ పై గెలుపొందిన ఎస్పీ టీంను కలెక్టర్ అభినందించారు.పోటీలో మంచి ప్రతిభను కనపరిచిన ఇరు జట్ల టీమ్ సభ్యులను కలెక్టర్, ఎస్పీలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, కలెక్టరేట్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని చౌటుపల్లె రోడ్డులో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు గురువారం శ్రీరామనవమి వేడుకలు ఆలయ ధర్మకర్తలు రామలింగారెడ్డి రఘునాథరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా శ్రీరామనవమి వేడుకలను ఒంటిమిట్ట తర్వాత ఇక్కడ అంగరంగ వైభవం గా నిర్వహిస్తున్నామని అన్నారు. స్వామివారిని నమ్ముకున్న వారికి కోరికలు తీరునని తెలిపారు. ఉదయం 9 గంటలకు కళ్యాణ మహెూత్సవం నిర్వహించి, చెక్కభజన కోలాటం నిర్వహించామన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించామనీ, చేరి వచ్చిన భక్తులకు సకల సౌకర్యాలు కల్పించామన్నారు. అనంతరం ఆరు గంటలకు అక్కాయపల్లె పురవీధులలో వైభవంగా బ్రహ్మోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది, తీర్థప్రసాదాలు అందుకున్నారు.

ప్రజాస్వామ్యంపై అనర్హత అంశంపై చర్చావేదిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం జరిగిన "ప్రజా స్వామ్యం పై అనర్హత " అంశం పై జరిగిన "చర్చవేదిక " కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు - ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ ఎన్ తులసి రెడ్డి హాజరయ్యారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యుడు కారు అంజనేయులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, మాజీ జిల్లా అధ్యక్షులు- నజీర్ అహ్మద్, ఏపీ సీసీ మెంబర్ బండి జకరయ్య,రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, హరి ప్రసాద్, సామాజిక కార్యకర్త-సమీరా, ధర్మ పరిచయ కమిటీ అధ్యక్షులు బాబు భాయ్, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి డబ్ల్యూ. రాము, హేతువాద సంఘ నాయకులు సిఆర్వి ప్రసాద్, బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి- సగిలి గురప్ప, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు- శ్రీనివాసులు,ఏపీ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు, మైనారిటీ రైట్స్ ఫోరం అధ్యక్షులు- దస్తగిరి, రలోక్ జనశక్తి పార్టీ నాయకులు- శ్రీకృష్ణదేవరాయ, తదితరులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ లోకసభ సభ్యత్వంపై అనర్హత అనవసర కారణాలతో, ఆరోపణలతో రెండు సంవత్సరముల జైలు తీర్పు ఇది పూర్తిగా మతోన్మాదుల అధికారిక దుర్వినియోగం. రాహుల్ గాంధీపై ఇటువంటి చర్య ప్రజాస్వామ్య లౌకిక వాదానికే గొడ్డలి పెట్టు. లలిత్ మోడీ, నీరవ్ మోడీ, నరేంద్ర మోడీ తదితర ఆర్థిక నేరాలకు పాల్పడిన వారంతా మోడీలంతా దొంగలే అని 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన విషయాన్ని వక్రీకరించి ఆగమేఘాల మీద చర్యలు తీసుకోవటం పూర్తిగా అధికార దుర్వినియోగమే. రాహుల్ గాంధీ విషయంలో మనువాదులు చేసిన కక్ష పూరితమైన చర్యను దేశంలోని అనేక పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. సెక్యులరిజం పరిరక్షణకు ప్రజాస్వామ్య లౌకికవాదు లందరూ కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకత తయారైంది. పార్టీలు వేరైనా సెక్యులరిజాన్ని కాపాడటానికి కలసికట్టుగా పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. లౌకిక వాదాన్ని కాపాడటం కోసం భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని అఖిలపక్ష కమిటీ నాయకులందరూ పిలుపునిచ్చారు.